GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 8 -02-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది

మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే సరైన నాయకున్ని ఎన్నుకోవాలి

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

8లో

## మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట భద్రత

- స్వేచ్ఛాయిత ఓటింగ్ కు ప్రాధాన్యత.
- మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ వెల్లడి
- స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల తనిఖీ

4లో




### మందుల అట్టలపై డాక్టర్ ప్రిస్క్రిప్షన్

# రాస్తున్న వైనం

## ప్రశ్నిస్తే పై అధికారులను అడుగుపో అంటూ రోగులపై దురుసు ప్రవర్తన

- సరూర్ నగర్ ప్రభుత్వ దావఖానలో సిబ్బంది పనితీరు పై విమర్శలు
- ప్రిస్క్రిప్షన్ పేపర్లకు డబ్బులు లేవు మమ్ముల్ని ఏం చేయమంటారు
- రోగికి ఏదైన జరిగితే ఎవరిది బాధ్యత..?
- ఆసుపత్రి పేరు చెబితేనే భయం భ్రాంతులకు గురవుతున్న రోగులు

**ప్రిస్క్రిప్షన్ స్లిప్‌పై కాకుండా టాబ్లెట్ అట్టాలపై రోగులకు మందులు రాస్తున్న వైనం స్థానికంగా ఉన్న సరూర్ నగర్ జీహెచ్ ఎంసీ సర్కిల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. కాని రోగులకు వ్యాధులు నయమవుతాయో లేదో కాని వారిపై ప్రవర్తిస్తున్న తీరే విమర్శలకుతావిస్తుంది.**



**క్రైమ్ మిర్రర్, ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్:**

పలువురు రోగులు ప్రిస్క్రిప్షన్‌కు సంబంధించి సదరు డాక్టర్‌ను అడుగగా నిధులు లేవు డబ్బులేవ్ మమ్ములను ఏం చేయమంటారు... కావల్సితే పై అధికారులను అడుగు పో అనే చందంగా దురుసుగా ప్రవర్తిస్తూ రోగులను భయభ్రాంతులకు గురి చేస్తుంది. ఈ ఆసుపత్రిలో ఉన్న వైద్యుల తీరు, వారు ప్రవర్తించే విధానంతో పలువురు రోగులు ఆసుపత్రికి రావడం మానేశారని భయట జనాలు మాట్లాడుకుంటున్నారు. రోగుల పట్ల నిర్లక్ష్యంగా వహరించే వైద్యులపై అధికారులు చర్యలు తీసుకొని రోగులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

# మందు అట్టాలపై డాక్టర్ ప్రిస్క్రిప్షన్ రాస్తున్న వైనం



ఆర్థికంగా చితికి పోయి ప్రభుత్వ ఆసుపత్రి ఉంది కదా అని వస్తే ఇక్కడ సామాన్యుడికి సరైనవైద్యం అందదం దేవుడెరుగు వారు ప్రవర్తించే తీరే బెజారెత్తిస్తుంది. ఆసుపత్రి పేరు ఉన్న ప్రిస్క్రిప్షన్ కాకుండా అట్టాలపై మందుల పేర్లు రాస్తే అవిసరైనవో కావో ఎవరికితెలుస్తుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగికి ఏదైన జరిగితే డాక్టర్ రాసిన మందుల సీటి సరైందో కాదో తెలుసుకోవడానికి ప్రిస్క్రిప్షన్ చూపడితే దానిపైన సరైన పేరు ఉండదు..ఒక వేళ అడిగిన తమది కాదని చేతులు ఎత్తేసిన చేసేదేమి లేదనిపలువురు రోగులు భయపడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిపైఉన్న నమ్మకం సన్నగిల్లే పరిస్థితులు ఎదురయ్యాయని పలువురు చర్చించుకుంటున్నారు. ఏదేమైన ఆసుపత్రి పేరు చెబితేనే రోగులు భయపడే పరిస్థితి దాపురించిందంటే అసుపత్రి పరిస్థతి ఎలాతయారైందో అర్థం చేసుకోవచ్చు.

**అధికారుల పర్యవేక్షణ లోపం**

ఉన్నత వైద్యాధికారుల పర్యవేక్షణ లోపం ఇక్కడ కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తుందని ఆరోపిస్తున్నారు.. అధికారుల పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉంటే ఆసుపత్రి సిబ్బంది వ్యవహరిస్తున్న తీరులో మార్పు రావచ్చని, రోగులలో ప్రభుత్వ దావకానాలపై నమ్మకం పెరిగి ప్రైవేట్ దావకానాలాకు వెళ్లే వారి సంఖ్య తగ్గించవచ్చని పలువురు రోగులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వ దావకానాలపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు...

# ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలి**

**సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక (జాక్ )**



**మంచిర్యాల, క్రైమ్ మిర్రర్:** ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కార్మిక సంఘాల ఐక్య వేదిక (జాక్ ) ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఏరియా ఖైరిగుడా ఓపెన్ కాస్ట్‌లో గేట్ మీటింగ్ ను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ, కార్పొరేట్లకు అనుకూలంగా, కాంట్రాక్టీకరణను ప్రోత్సహిస్తూ కార్మికులకు ఉద్యోగ భద్రత, వేతన భద్రత లేకుండా చేసే విధంగా నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుందని తీవ్రంగా విమర్శించారు. ప్రైవేటీకరణకు అడ్డుగా కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను మార్చడమే ప్రభుత్వ ధ్యేయంగా మారిందన్నారు. ఇప్పటికే దేశంలోని నవరత్న, మినీ రత్న, మహారత్న ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ, జిందాల్ వంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు బొగ్గు పరిశ్రమను ప్రైవేటీకరించడంతో పాటు సింగరేణి సంస్థను కూడా నిర్వీర్యం చేసే కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. సింగరేణి సంస్థ ఎక్స్‌ప్లోరేషన్ ద్వారా గుర్తించిన బొగ్గు నిల్వలను కార్పొరేట్లకు అప్పగించాలనే విధానాల్లో ఈ లేబర్ కోడ్‌లు భాగమని తెలిపారు. కావున కార్మిక హక్కుల రక్షణ, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఫిబ్రవరి 12, 2026న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో గని కార్మిక వర్గం అంతా ఐక్యంగా పాల్గొనాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ గేట్ మీటింగ్‌లో హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పి. రాజబాబు, శివారెడ్డి, భోగె రవీందర్, టీఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ టీ. మనీ రామ్ సింగ్, జి. దుర్గయ్య, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఎండి. చాంద్ పాషా, బండారి తిరుపతి (ఐఎఫ్‌టీయూ జిల్లా కన్వీనర్), అంబాల మహేందర్, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎన్నాం శంకర్ (బెల్లంపల్లి ఏరియా బాధ్యులు), నీరటి రాజన్న (టీఎస్‌యూఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్), ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఏం. పోషమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో జెల్లీ సతీష్ దూకుడు

**నస్పూర్ క్రైమ్ మిర్రర్:** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కు ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో 4వ డివిజన్ నుంచి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (సింహం గుర్తు) అభ్యర్థిగా జెల్లీ సతీష్ ఎన్నికల బరిలో నిలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికే ప్రజల నుంచి విశేష స్పందన పొందుతున్న సతీష్‌కు మరింత బలం చేకూర్చేలా మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు ప్రచారానికి రానున్నట్లు పార్టీ వర్గాలు ప్రకటించాయి.ప్రజల పక్షాన నిలబడి సేవ చేయడమే తన రాజకీయ బాధ్యత అని ఎప్పుడూ తెలిపే కల్వకుంట్ల కవిత,జెల్లీ సతీష్‌కు మద్దతు తెలపడం 4వ డివిజన్ రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.నేడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో 4వ డివిజన్ పరిధిలో ఆమె విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు సమాచారం.ఈప్రచారంతో జెల్లీ సతీష్ గెలుపు మరింత ఖాయమవుతోందన్న భావన ప్రజల్లో బలపడుతోంది.ఎన్నికల ప్రచారం గడప గడపకు చేరువ అవుతున్న తరుణంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు తెలుపుతున్నారని,కచ్చితంగా ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్నారని సతీష్ తెలిపారు.



# పేదల కష్టాలు తీర్చేందుకే వచ్చా...

**రెండో వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి బుషిపాక వాసు**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** పేద కుటుంబంలో జన్మించిన తనకు పేదల కష్టాలన్నీ తెలుసు అని వారి కష్టసుఖాల్లో భాగస్వామిని అయ్యేందుకే రాజకీయాల్లోకి వచ్చానని చండూరు మున్సిపల్ రెండో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బుషిపాక వాసు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ. తాను గతంలో చండూరు పట్టణ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా అలాగే ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్ గా పనిచేసిన అనుభవం తనకు ఉందని పేర్కొన్నారు. విద్యార్థిగానే ఉంటూ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనను గుర్తించి కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తనకు ఓటు వేసి గెలిపిస్తే వార్డులో మౌలిక సదుపాయాలు కల్పిస్తానని ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. పిలిస్తే పలికే నాయకునిగా ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. అధికార పార్టీకి ఓటు వేస్తే అభివృద్ధి పథకాలు చేరువవుతాయని తెలిపారు. అర్హులైన వారందరికీ పింఛన్లు ఇందిరమ్మ ఇల్లు అందిస్తానన్నారు. సిసి రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేస్తానన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా అన్నా అంటే తాను ఉన్న అంటూ పలుకుతానని తెలిపారు. ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు.

# బలమైన లక్ష్యం ఉంటే విజయం సులభం

## మన జీవితాలకు మనమే శిల్పులం

**మంచిర్యాల, 7,క్రైమ్ మిర్రర్:** బలమైన లక్ష్యం ఉంటే విజయం సులభం అని బలమైన లక్ష సాధన, కృషి, పట్టుదలతో జీవితంలో అనుకున్న విజయాలు సులభంగా సాధించవచ్చని పి.ఎం శ్రీ స్కూల్స్ మోటివేషన్ స్పీకర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, సైకాలజిస్ట్, పర్యావరణ వేత్త గుండేటి యోగేశ్వర్ తెలిపారు. చెన్నూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన విద్యార్థుల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని "వ్యక్తిత్వ వికాసం మరియు ఉత్తమ ఫలితాల సాధన" అనే ప్రత్యేక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులను ప్రేరేపించారు. సానుకూల దృక్పథానికి తోడ్పడే సూచనలతో విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. బీద కుటుంబాల నుంచి మొదలుపెట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఉన్నత స్థాయికి చేరిన మహానుభావులను స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆశయంతో, పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో చదివి విజయం సాధించవచ్చని, మన జీవితాలను మనమే చెక్కి అద్భుతమైన శిల్పాలుగా మలచుకోవచ్చని అన్నారు. ఇంకా, మెడిటేషన్ ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చని, పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపే అవకాశం మన చేతిలోనే ఉందని విద్యార్థులను ప్రేరేపించారు. సదస్సులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుస్తకాలు, బహుమతులను అందజేశారు. విద్యార్థులలో స్ఫూర్తి నింపి విజయం వైపు ప్రేరణ కలిగించిన గుండేటి యోగేశ్వర్ ను పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అర్షనపల్లి సతయ్య ఆయన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు ఫణి రాజ, స్వర్ణప్రియ, పద్మప్రియ, వాణి శ్రీ, నిర్మల, ఆంజనేయులు, భారత్ కుమార్, ప్రశాంత్, శృతి, రజిత, సాయి కృష్ణ, రాజమొగిలి, హమ్మవాజ్, సమ్మగౌడ్, ప్రీతీ, వంశీ, సాయి కుమార్. పి విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు.

# వాహనాలకు అమరుస్తున్న ఎల్ఈడి లైట్లతో ప్రమాదమే.!

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):**-రహదారులపై రాత్రి వేళ ప్రయాణం అంటేనే ఒకప్పుడు భయం ఉండేది. కానీ ఇప్పుడు ఆ భయం రెట్టింపవుతోంది. దీనికి ప్రధాన కారణం వాహనాలకు అమర్చుతున్న మిరుమిట్లు గొలిపే, ఎల్ఈడి (రాజుణ), ఫోకస్ లైట్లు. కంపెనీ ఇచ్చే సాధారణ లైట్ల కంటే ఎక్కువ వెలుతురు ఉండాలనే ఉద్దేశంతో, వాహనదారులు చేయించుకుంటున్న ఈ మార్పులు, ఇతరుల ప్రాణాల మీదకు తెస్తున్నాయి. సాధారణంగా వాహనాల హెడ్ లైట్లు రోడ్డును స్పష్టంగా చూపించేలా అమర్చబడి ఉంటాయి. అయితే అదనంగా అమర్చుతున్న హై-ఇంటెన్సిటీ ఫోకస్ లైట్లు, ఎదురుగా వచ్చే వాహనదారులను తాత్కాలికంగా అంధులను చేస్తున్నాయి. ఎదురుగా వచ్చే తీవ్రమైన వెలుతురు వల్ల, డ్రైవర్ల కళ్లు బైర్లు కమ్మి, రోడ్డు పక్కన ఉన్న మలుపులు, పాదచారులు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా హైవేలపై ఈ లైట్ల ప్రభావం ఎక్కువగా ఉంటోంది. ఒక్క క్షణం దృష్టి చెదిరినా వాహనం అదుపు తప్పి ఘోర ప్రమాదాలు సంభవిస్తున్నాయి. మోటార్ వాహన చట్టం ప్రకారం వాహన తయారీదారులు నిర్ణయించిన సామర్థ్యం కంటే, ఎక్కువ వాటేజీ ఉన్న బల్బులను, అదనపు ఎల్ఈడి స్ట్రిప్స్‌ను వాడటం నేరం. అయినప్పటికీ, యువత స్టైల్ కోసం, మరికొందరు స్పష్టమైన వెలుతురు కోసమని, నిబంధనలను బేఖాతరు చేస్తూ ఈ లైట్లను అమర్చుకుంటున్నారు. ప్రమాదాలను అరికట్టాలంటే కేవలం




జరిమానాలు మాత్రమే సరిపోవు, వాహనదారుల్లో మార్పు రావాలని ప్రజలు భావిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫోకస్ లైట్లను వెంటనే తొలగించాలని, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ఎల్ఈడి లైట్ల వల్ల కలిగే అనర్థాలపై, డ్రైవర్లకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. మనం వాడే మితిమీరిన వెలుతురు వేరొకరి ఇంట్లో చీకటి నింపకూడదని, ప్రతి వాహనదారుడు గుర్తుంచుకోవాలి. మార్పు కోసం అధికారుల ముందడుగు, ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చు..

# మున్సిపల్ ఎన్నికల సమర శంఖం...

**రజక అభ్యర్థుల గెలుపే మన లక్ష్యం : టిఆర్ఆర్ఎస్ గోపి రజక**

**జనగామ జిల్లా, ఫిబ్రవరి 07(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రజక అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కులస్తులకు పిలుపునిచ్చారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీల్లో వివిధ పార్టీల తరపున, స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో ఉన్న రజక సామాజిక వర్గ అభ్యర్థులకు కుల బాంధవులు అండగా నిలవాలని ఆయన కోరారు. రజకుల ఐక్యతను చాటేలా మన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. మన అమూల్యమైన ఓటుతో పాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల మద్దతు కూడా కూడగట్టి మన వారిని కౌన్సిలర్లుగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. బీసీల రాజ్యాధికారం రావాలనే ధ్యేయంతోనే ఈ ఎన్నికల్లో శక్తివంచన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న మాట్లాడుతూ.. రజక కులస్తులు అందరూ కలిసికట్టుగా అభ్యర్థులకు సహకరించాలని, ప్రచారంలో చురుగ్గా పాల్గొంటూ ఇతర సామాజిక వర్గాలను కూడా మోటివేషన్ చేయాలని కోరారు. రజక అభ్యర్థుల గెలుపు మన జాతి గౌరవాన్ని



పెంచుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ మామిడాల ప్రభాకర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న,కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాకలక్ష్మి , మహిళా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాజు దివ్య,జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి యాకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక రాములు,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షులు పొలాస సాయి కుమార్, జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఐతరాజు రాజు, జిల్లా ఉపాధ్యక్షులు పెలిమెల్లి వెంకటయ్య,జిల్లా ముఖ్య సలహాదారులు మెంతన కిష్టయ్య,మడెల్ పాటి రమేష్ ,జిల్లా ప్రచార కార్యదర్శి కొన్నె ఉపేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం పాపయ్య,కొడకండ్ల మండల అధ్యక్షులు రాపోలు సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కేంద్రం సరిపడిన యూరియా కేటాయించిన

**తెలంగాణా రైతులకు శాపంగా మారిన యూరియా**

**మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** కేంద్రం సరిపడ్డ యూరియా తెలంగాణాకు కేటాయించినప్పటిపికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా పట్ల అనేక ఇబందులు గురించేస్తుందని బిజెపి నెలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం పేద రైతులను మోసం చేస్తుందని అన్నారు, యాప్ ద్వారా అనేక షరతులు పెట్టి వారి జీవితాలతో ఆదుకుంటుందని అన్నారు, యూరియా ఇప్పటికైనా సహకార సంఘాల ద్వారా ఇవ్వడం వల్ల ప్రభుత్వం, సహకార సంఘాలు బలోపేతం అవుతుందని అన్నారు, ఫర్టిలైజర్ షాపులకు అనుమతించడం వల్ల పేద రైతులకు కేంద్ర ప్రభుత్వం నిర్దిదిష్టించిన రేటు కంటే



అధికంగా వసూలు చేస్తున్నారని, అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల అగ్రహానికి గురికాక తప్పదని అన్నారు, రాష్ట్ర మంత్రివర్యులు దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కందరబోయిన వెంకటరమణ, కొండా హర్షవర్ధన్, జెల్లా సురేష్, జోగుపర్తి నారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే సహకారంతో వీధి దీపాలు ఏర్పాటు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** మునుగోడు మండలంలోని కొంపెల్లి గ్రామంలో మహా శివరాత్రి జాతర పురస్కరించుకొని వీధిదీపాల సమస్యను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వెదిరే విజేందర్ రెడ్డి తీసుకెళ్లగా వెనువెంటనే 63 లైట్లు మంజూరు చేయించారు..శనివారం స్తంభాలకు లైట్లు వేయించారు..వెదిరే విజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో జరిగే శివరాత్రి ఉత్సవాలకు లైట్లు ఏర్పాటు చేసినందుకు ఎంఎల్ఏ కు కృతజ్ఞతలు తెలిపారు..సర్పంచ్ జీడిమడ్ల నిర్మల దశరథ,వార్డు సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఘనంగా TNGOs యూనియన్ మున్సిపల్ ఉద్యోగుల ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** ఖమ్మం నగరంలోని ఎచీ+ూం భవనంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (ఎచీ+ూం) యూనియన్ మున్సిపల్ ఉద్యోగుల ఫోరం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీఎన్జీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు గుంటుపల్లి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఎచీ+ూం యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. మున్సిపల్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఫోరం పని చేస్తుందని, ప్రభుత్వం నుండి పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.మున్సిపల్ ఉద్యోగులు విధుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి ఈ ఫోరం ఒక వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎచీ+ూం జిల్లా జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్ మున్సిపల్ ఉద్యోగుల ఫోరం అధ్యక్షులు సుధాకర్ కార్యదర్శి శ్రీనివాసరావు మున్సిపల్ శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బుర్రి వెంకటేశ్వర్లు మున్సిపల్ ఫోరం జిల్లా కార్యవర్గం వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు రాంచందర్, నాగరాజు, రవీందర్, శ్రీను, ప్రేమ్ రెడ్డి, అనురాధ, సుజిత, కవిత, రజని, వసంత, ప్రత్యూష, అర్చన మరియు ఫోరం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మర్రిగూడలో 'జల్ సేవ'పై ప్రత్యేక అవగాహన

**వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు**



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** మండల కేంద్రమైన మర్రిగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో, శనివారం జల్ సేవ కార్యక్రమంలో భాగంగా, సమ్మర్ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. స్థానిక సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్ అధ్యక్షతన, జరిగిన ఈ సమావేశంలో గ్రామ నీటి సరఫరా, పారిశుద్ధ్యం, రాబోయే వేసవి సవాళ్లపై సుదీర్ఘంగా చర్చించారు. విలేజ్ వాటర్ అండ్ శానిటేషన్ నియామకం, గ్రామంలో నీటి నిర్వహణను పర్యవేక్షించడానికి, ప్రత్యేక కమిటీ నియామకంపై చర్చ, పైప్‌లైన్ లీకేజీల వల్ల నీరు వృథా కాకుండా, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా, పూర్తిస్థాయిలో శుద్ధి చేసిన సురక్షిత మంచినీటిని అందించాలని నిర్ణయించారు. రాబోయే ఎండకాలంలో గ్రామస్థులకు తాగునీటి ఎద్దడి కలగకుండా, ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్ వీరమళ్ళ సూచించారు. ప్రజల ఆరోగ్యం సురక్షితమైన నీటిపైనే ఆధారపడి ఉంటుందన్నారు. వేసవిలో ఒక్క చుక్క నీరు కూడా వృథా కాకుండా, చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో, వాటర్ గ్రిడ్ ఏఈ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి యూసుఫ్, వార్డు సభ్యులు, ఇతర పాలకవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు..

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 170వ అన్నదాన కార్యక్రమం.....

**చందానగర్ క్రైమ్ మిర్రర్ :** హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 170వ అన్న దాన కార్యక్రమంలో ఈ శనివారం చందానగర్ గంగారంలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ అన్న దాన కార్యక్రమంలో హోప్ సభ్యులతో కలిసి చైర్మన్ విజయ్ కుమార్ ప్రజలకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ వారం అన్నాదాన కార్యక్రమంలో సుమారు 2000లకు పైగా ప్రజలు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. అన్న దాన కార్యక్రమంతో పాటు అనేక సేవా కార్యకారమాలు సైతం చేపడుతున్నామని ఈ సందర్భంగా హేప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హోప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించండి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపు**

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 07(క్రైమ్ మిర్రర్):** నిరంతరం రైతాంగము, వ్యవసాయ కూలీలు, కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, మున్సిపల్ పట్టణాల అభివృద్ధి కోసం ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. శనివారం భూదాన్ పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 4వ వార్డు సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి ని గెలిపించాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ వార్డులో ప్రచారం నిర్వహించిన అనంతరం జరిగిన సభలో పాల్గొని మాట్లాడుతూ ఎర్రజెండా నిరంతరం ప్రజల హక్కుల కోసం, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతుందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రైవేటు పరం చేస్తూ దేశ సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. మరో పక్క ప్రజా సంక్షేమాన్ని, ప్రజలకు ఉపయోగపడే అనేక చట్టాలను మారుస్తున్నారని అన్నారు. మత భావజాలం పేరుతో ప్రజల మధ్యన ఘర్షణ వాతావరణం సృష్టిస్తూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. ప్రజల పైన అనేక రకాలైన భారాలు మోపుతూ, ధరలు పెంచుతూ వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. మరోపక్క రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమయ్యాడని విమర్శించారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, గ్యాస్ సబ్సిడీ, అందరికీ రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నిరుద్యోగ భృతి, మహిళలకు 2500 రూపాయలు, అన్ని రకాల పెన్షన్ పెంపుదల లాంటి పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ పట్టణాలు, కార్పొరేషన్లు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని పేదలు నివసిస్తున్న బస్తీలలో మౌలిక సమస్యలు పెద్ద ఎత్తున పేరుకుపోయాయని అన్నారు. మున్సిపల్ పట్టణాల అభివృద్ధి కోసం, ప్రజల పక్షాన పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని, పోచంపల్లి మున్సిపల్ 4వ వార్డులో



పోటీ చేస్తున్న వడ్డేపల్లి యాదగిరి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ పోచంపల్లి పట్టణంలో మురికి నీళ్ల సమస్య పరిష్కారం కావాలన్నా, ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు రావాలన్నా, మున్సిపల్ పట్టణంలోని అన్ని వార్డులలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్తు, వీధిలైట్లు రావాలన్న, అందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు కావాలన్నా, కార్మికులకు సమగ్ర చట్టం కావాలన్నా ప్రజల పక్షాన నిరంతరం పోరాడేది ఒక సిపిఎం పార్టీనె అన్నారు. అందుకు 4వ వార్డులో పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించగా. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, అభ్యర్థి వడ్డేపల్లి యాదగిరి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, బొమ్మలరామారం, తుర్కపల్లి మండల పార్టీల కార్యదర్శులు ర్యాకల శ్రీశైలం, పోతరాజు జహంగీర్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, పట్టణ, మండల కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, నోముల కృష్ణారెడ్డి, పత్తి బిక్షపతి, నెల్లికంటి జంగయ్య, సామ జంగారెడ్డి, కోట అశోకు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష పార్టీలకు ముచ్చెమటలు

**పుర 'పోరు'కు కాంగ్రెస్ నాయకులు**

**భూపాలపల్లిలో జోరందుకున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం**

**ప్రచార జోరులో మహాదేవపూర్ హస్తం నాయకులు**

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం చేస్తూ ప్రజా శ్రేణిలో నిమగ్నమయ్యారు. మహాదేవపూర్ మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు సమన్వయం చేసుకుంటూ చేసుకుంటూ అభ్యర్థులను గెలిపించే బాధ్యతలు చేపట్టాలని సూచిస్తున్నారు. భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలం ఇతర పార్టీలకు ముచ్చెమటలు పట్టిస్తున్నది. గత ప్రభుత్వం అభివృద్ధిని మరవడం, ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, తదితర కారణాలతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీపై ప్రజావ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తున్నది. అభ్యర్థుల ఎంపిక ప్రతిపక్ష పార్టీలకి తలనొప్పిగా మారడంతో పాటు చివరి క్షణంలో జాబితా విడుదల చేసింది. 30 వార్డులున్న భూపాలపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు బరిలో నిలిచారు. గత ప్రభుత్వంలో భూపాలపల్లి పట్టణ అభివృద్ధి ముందుకు సాగకపోవడం, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలోనే వార్డుల్లో శిలాఫలకాలు ఏర్పాటు చేసి ఉనికిని చాటుకునే ప్రయత్నం చేయడం, బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో అవకతవకలు జరుగడం, జోరుగా డబ్బులు వసూలు చేయడం, ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం తదితర కారణాలతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వైపు మొగ్గుచూపుతున్నారు. బీఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉన్నా వార్డుల్లో పోటీదారుల సంఖ్య పెరగడం, అనంతరం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఉపసంహరించుకోవడం, ఒక్కచోట కూడా రెబల్స్ లేకపోవడం లాంటి కమిట్‌మెంట్‌తో బీఆర్ఎస్ ఎన్నికల బరిలోకి వెళ్తుంది. ఈ నేపథ్యంలో సీఎం స్వయంగా ఎన్నికల ప్రచారం నిర్వహించి మళ్లీ హామీలతో ప్రజాభిమానం కూడగట్టుకునే ప్రయత్నం చేయబోతున్నట్లు తెలుస్తుంది. సీఎం పర్యటన ఆ పార్టీ అభ్యర్థులకు ఏ మేరకు ఉపయోగపడుతుందో వేచి చూడాలి.



# మియాపూర్‌లో నేడు ఘనంగా బాడ్మింటన్ టోర్నమెంట్ ప్రారంభం..

లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో క్రీడా సంబరం..



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో మియాపూర్‌లో భారీ బాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించబడుతోంది. క్రీడల పట్ల యువతకు ఆసక్తిని పెంపొందించడం ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంటు ఆదివారం ఉదయం మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రారంభం అవుతుంది. అనంతరం పోటీలలో గెలిచిన విజేతలకి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ల చేతుల మీదుగా బహుమతుల ప్రదానం జరుపబడును. టోర్నమెంట్ వివరాలు:నిర్వాహకులు ప్రసాద్స్ ఫౌండేషన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ నేతృత్వంలో జరుగుతాయి. వేదిక: ఫ్రెండ్స్ బాడ్మింటన్ కోర్టు, శ్రీ ఆరోబిందో కాలనీ, జె పి నగర్, మియాపూర్, హైదరాబాద్. ఈ క్రీడా పోటీలకు స్థానిక యువత, బాడ్మింటన్ క్రీడాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి టోర్నమెంట్ లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా నిర్వాహకులు తెలియజేశారు.

# ఘనంగా శ్రీ భ్రమరాంబ సమేత జ్యోతిర్లింగాల మహా పడిపూజా..

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** మాదాపూర్ లో ఘనంగా శ్రీ భ్రమరాంబ సమేత జ్యోతిర్లింగాల మహా పడి పూజా కార్యక్రమాన్ని మాదాపూర్ లోని కుమ్మరి బస్తి లో శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి జ్యోతిలింగం, శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్య స్వామి పూజా కార్యక్రమాలు శ్రీ ఆనందిచారి గురుస్వామి కరకమలములచే ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క పూజ కార్యక్రమానికి అన్నదాత ప్రభువులు శ్యాములేటి దంపతులు చంద్రయ్య, లక్ష్మమ్మ అన్నదాత ప్రభువులుగా సేవలందించారు. ఈ పూజ కార్యక్రమానికి భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారని పూజ నిర్వాహకులు తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో శ్యామ్ లేటి రాజేష్ , శ్యామ్ లేటి అభిలాష్ ,యాదగిరి, గడ్డ కుమార్,భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించారు.





# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అర్ధ రహితం..!

సీఎం హోదాలో అబద్దాలు మానుకోవాలి..!

బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్) :** బిఆర్ఎస్ నుండి బిజెపి నేతలు మామూళ్లు తీసుకుంటున్నారని బిజెపి బియర్ఎస్ పార్టీలది వీణావాణి బంధం అని పలు సభల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. బియర్ఎస్ పార్టీ ఆవిర్భావం తర్వాత జరిగిన పలు ఎన్నికల్లో బియర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు పొత్తు పెట్టుకుని అధికారాన్ని అనుభవించాయని అలాంటప్పుడు ఏఏ పార్టీలు వీణా వాణి పార్టీలో తెలంగాణా ప్రజలు మరచిపోలేదని అన్నారు.రైతు సంక్షేమం కోసం ఇరవై ఒక లక్షల కోట్లు వెచ్చించామని రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేశామని చెప్పడం సిగ్గుచేటని ఈ విషయపై తెలంగాణా సర్వోన్నత న్యాయస్థానంలో ఒక రైతు ప్రజావ్యాజ్యం వేసిన తెలుసుకోవాలన్నారు. రైతులు పండించిన ప్రతి పంటకు కేంద్రమే గిట్టుబాటు ధర ఇస్తుందని రైతులు పండించిన వరి పంటకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని పదిహేను వేలు రైతుబందు అని బోగస్ మాటలు చెప్పి రైతులను మోసం చేసింది చాలక అసత్యాలు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. పంచాయతీలకు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం మూడు వేల కోట్ల రూపాయలలో మొదటి విడతగా 259 కోట్లు విడుదల చేస్తే బిజెపి అధ్యక్షులు తెలంగాణా రాష్ట్రానికి గాడిదగుడ్డు తెచ్చారని కేంద్ర మంత్రులను బండి గుండు అంటూ సంభోదించడం తెలంగాణా ఎంపీలకు మోడీగారి ముందు నిలబడే ధైర్యం లేదని మోదీ దగ్గర వీల్ల మొఖాలు చెల్లవని చేసిన వ్యాఖ్యలు ముఖ్యమంత్రి రాజకీయ నైతిక విలువలకు అద్దం పడుతోందని అన్నారు. కోట్లాది రూపాయలతో ఇంటిగ్రెటెడ్ స్కూళ్లకు నిర్మాణం చేస్తున్నామ్మన్న ముఖ్యమంత్రి విద్యార్థులకు బకాయి పడ్డ ఫీజు రీయంబర్స్మెంట్ ఎందుకు చెల్లించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో మద్యానికి ఇచ్చిన ప్రాధాన్యత విద్యకు ఇవ్వడం లేదని అందుకే విద్యార్థులు మద్యం సేవించి స్కూల్ వచ్చారని బెల్టు షాపులను కట్టడి చేయడంలో ప్రభుత్వం విఫలం అయినందువల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఓటుకు నోటు కేసులో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ రేవంత్ రెడ్డిని కాపాడితే ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ ను కాపాడడానికే టీవీ సీరియల్ లాగా విచారణ పేరిట సాగదీస్తున్నారని దుయ్యబట్టారు.

# మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట భద్రత:

స్వేచ్ఛాయిత ఓటింగ్ కు ప్రాధాన్యత.

మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ వెల్లడి

స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల తనిఖీ



**రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 7: (క్రైమ్ మిర్రర్):** జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్‌కు త్వరలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతోందని, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ తెలిపారు. ప్రజలు ఎటువంటి భయం లేకుండా, స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్, కౌంటింగ్ హాల్‌లను బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సీఐ రమేష్, రామకృష్ణపూర్ ఎస్ఐ శ్రీధర్‌లతో కలిసి ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లను సున్నిత, అతి సున్నిత ప్రాంతాలుగా వర్గీకరించి దానికి అనుగుణంగానే బందోబస్తు ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించారు. ప్రజలందరూ బాధ్యతగా 100 శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ పూర్తి రక్షణ కల్పిస్తుందని, ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో ఎన్నికలు పూర్తయ్యేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని డీసీపీ కోరారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి కూడా నిబంధనల పట్ల స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# అలుగునూరులో విద్యుత్ శాఖ ప్రజా బాట

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్) :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో శనివారం ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాస నరేందర్ యాదవ్ గ్రామంలోని విద్యుత్ సమస్యలను అధికారులకు విన్నవించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని లూజ్ కలక్షన్లను సరి చేయడం జరుగుతుందని, అవసరమైన చోట స్తంభాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో లైన్ మెన్ రాజు, విద్యుత్ సిబ్బంది గ్రామస్తులు వెంకన్న,ఇటికాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## చైన్ మెన్ గ్రేడ్-డి పదోన్నతులకు పరీక్షల నిర్వహణ

**మందమర్రి ఫిబ్రవరి 7 (క్రైమ్ మిర్రర్):** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం ఇంటర్నల్ చైన్ మెన్ గ్రేడ్‌ఈ నుంచి హెడ్ చైన్ మెన్ గ్రేడ్‌డి పదోన్నతుల కోసం ప్రాక్టికల్, థియరీ పరీక్షలు నిర్వహించారు. హెడ్ చైన్ మెన్ గ్రేడ్‌డి విభాగంలో మొత్తం రెండు పోస్టులకు గాను నలుగురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, ఒక అభ్యర్థి మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షలను ఎస్.ఓ టు జీఎం జీఎల్ ప్రసాద్, మందమరి ఏరియా డీజీఎం (ఏరియా సర్వే ఆఫీసర్) దేశాయ్, డీజీఎం పర్సనల్ సిహెచ్ అశోక్, డీజీఎం ఐఈడీ కిరణ్ కుమార్, డివైఎస్ఎస్ఓ ఏ.ప్రసాదరావు కమిటీ సభ్యులుగా పర్యవేక్షించారు. పరీక్షలు నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## ఆకట్టుకున్న 'దేవార్చన' భరత నాట్య నృత్య ప్రదర్శన

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** పలువురు భరత నాట్య కళాకారుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. ప్రముఖ భరత నాట్య గురువు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయెన్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు



చేసిన నారాయణి నాట్యాలయ మినీ ఆడిటోరియంలో నిర్వహించిన దేవార్చన భరత నాట్య ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. నృత్యకారులు ఊర్విజ, సోమవిధిగ్న, ఓహన, అవ్యా, హర్షిత, రుచితలు గణేశ కౌతం, జతీశ్వరం, శబ్దం, పద వర్ణం, గంగా కీర్తనం, శివ కీర్తనం, దేవి కీర్తనం, క్షత్రియ పదం, తిల్లాన, మంగళం అంశాలను భరత నాట్య నృత్య రూపకంలో ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కోమటి సత్యనారాయణ

**చండూరు, క్రైమ్ మిర్రర్:** ఆరో వార్డు బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగిన కోమటి సత్యనారాయణ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మొదట ఈయన పైన అంచనాలు లేవు. కానీ రోజురోజుకి ఎవరికి అంచనాలు అందకుండా తన



ప్రచార శైలితో ముందుకు దూసుకుపోతున్నారు. ఆరో వార్డులో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజలతో మమేకం అవుతూ నిత్యం ప్రచారంతో ముందుకు సాగుతున్నారు. విజయమే పరమావధిగా ముందుకు సాగుతున్న ఈయనకు తన సోదరుడు బీజేపీ సీనియర్ నేత కోమటి వీరేశంతో పాటు పార్టీ శ్రేణులు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తుండటంతో విజయోత్సవంగా ముందుకు సాగుతున్నారు. ప్రజల నుంచి కూడా పాజిటీవ్ టాక్‌ను సొంతం చేసుకుంటున్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ జిల్లాలో పకడ్బందీ నిఘా

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ నిఘా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):-** జిల్లాలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం సర్వసన్నద్ధమైంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే అక్రమ మద్యం, నగదు పంపిణీని అరికట్టడమే లక్ష్యంగా, జిల్లా వ్యాప్తంగా తనిఖీలను ముమ్మరం చేసినట్లు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షణ ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా, శనివారం జిల్లా ఎస్పీ స్వయంగా పలు కీలక చెక్ పోస్టులను సందర్శించారు. తనిఖీ కేంద్రాల వద్ద వాహనాల సోదాలు, జరుగుతున్న తీరును పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రధాన రహదారులతో పాటు, సరిహద్దు ప్రాంతాలు, గ్రామీణ మార్గాల్లో కూడా 24/7 నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో పాటు, అన్ని రకాల రవాణా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామన్నారు. మద్యం, భారీ మొత్తంలో నగదు, గిఫ్ట్ వస్తువుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామని, ఎన్నికల నిబంధనలను అతిక్రమించి అక్రమాలకు పాల్పడే వారిపై,



నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని ఎస్పీ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే ఏ ప్రయత్నాన్ని సహించబోమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని, ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు పంపిణీ, మద్యం సరఫరా గురించి సమాచారం తెలిస్తే, వెంటనే స్థానిక పోలీసులకు కానీ, కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్ఐ గోపాల్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా: కొత్తపాటి సతీష్

### నేను పెరిగింది విశ్వబ్రాహ్మణుల మధ్యే

**చండూరు,క్రైమ్ మిర్రర్:** మధ్యతరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన నాకు పేదల కష్టాలు అన్ని తెలుసునని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, పదో వార్డు అభ్యర్థి కొత్తపాటి సతీష్ అన్నారు. శనివారం నాడు ఆయన మాట్లాడుతూ తాను విశ్వబ్రాహ్మణుల మధ్యనే పెరిగానని వారి కష్టాలు అన్ని నాకు బాగా తెలుసునన్నారు. బీఎస్సీ చదివిన తాను విద్యార్థి దశలోనే ఏబీవీపీ నాయకుడిగా విద్యార్థుల సమస్యలపైన పోరాడటంతో పాటు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నానని తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేశానన్నారు. ఇప్పటికీ చేస్తునే వస్తున్నానన్నారు. కాని తాను ఎప్పుడు ప్రచార ఆర్భాటాలకు పోలేదన్నారు. స్వయం కృషితో ఎదిగిన తనకు పేదల



కష్టాలు తెలుసునన్నన్నారు. వారికి సేవ చేసేందుకే తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పదో వార్డులో ప్రచారం చేసిన తాను అన్ని సమస్యలు తెలుసుకోవటం జరిగిందన్నారు. ఏ పదవి లేకున్నా ఇప్పటికే అనేక సహాయ కార్యక్రమాలు చేస్తూ వస్తున్న తాను ప్రజలు ఆశీర్వదిస్తే వారికి అన్ని విధాల ఆపన్న హస్తం అందిస్తానని తెలిపారు. మౌలిక సదుపాయాలతో పాటు పేదల కుటుంబానికి తానే పెద్ద కొడుకు అవుతానన్నారు. కారు గుర్తు పైన ఓటు వేసి తనను గెలిపొందించాలన్నారు.

# పెదనెమిల మాజీ సర్పంచ్ బానోతు మంగ్యానాయక్ మృతి

### సంతాపం తెలిపిన పలువురు నాయకులు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పెదనెమిల మాజీ సర్పంచ్ బాణోత్ మంగ్యా నాయక్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకొని పలువురు రాజకీయ నేతలు మంగ్యా నాయక్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటంబ సభ్యులకు



ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో పెదనెమిల సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి,కొత్తతండ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ వాంకుడోత్ వీరమ్మ హన్మంత్,కొత్తతండ గ్రామశాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు గుగులోతు బాలకోటి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,పెదనెమిల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మరాఠీ రామస్వామి,విశ్రాంత ఉద్యోగుల సంఘం మండలం అధ్యక్షులు , భాశనపల్లి మల్లయ్య, సురకంటి నర్సిరెడ్డి గారు,నాగం మల్లారెడ్డి ,పెదనెమిల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ గుండగాని ఉపేంద్ర-వెంకన్న, మెంటబోయిన సోమయ్య ,ఐతరాజు మల్లయ్య,కనకం శ్రీరాములు,ఎడ్ల శ్రీను, గుర్రం సత్యనారాయణ,కనకం ప్రభాకర్ ,పెదనెమిల వార్డు సభ్యులుచింతమల్ల నగేష్ , గుర్రం అనసూర్య,యువజన నాయకులు పయ్యావుల శంకర్,తన్నీరు గోపి, గుర్రం మహేష్ ఉన్నారు.

# జ్ఞాన సామర్థ్య పరీక్షలలో మేటిగా ఆదిత్య విద్యార్థులు

భావి భారతదేశానికి ఉత్తమ శాస్త్రవేత్తలుగా నేటి విద్యార్థులను అందించడమే లక్ష్యం : కరస్పాండెంట్ సంకూరి జయ ప్రకాష్.

**గండిపేట్ : క్రైమ్ మిర్రర్:** అన్ని రంగాల్లో ప్రపంచ దేశాలకు దిక్సూచిగా మారుతున్న భారత దేశానికి విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి భావి భారత శాస్త్రవేత్తలను అందించాలనేదే తమ లక్ష్యమని కాటేదాన్ వెంకటేశ్వర కాలనీలోని ఆదిత్య టాలెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ సంకూరి జయ ప్రకాష్ అన్నారు. అందుకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామనడానికి తాజాగా విడుదలైన కాట్ ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. శుక్రవారం ఆ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల కాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జ్ఞాన సామర్థ్య పరీక్ష' ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థిలో జ్ఞాన సామర్థ్య ఉంటుందని, అది ఏరంగం పై వారికి ఉందో వెలికితీస్తేనే ఆ రంగంలో వారురాణిస్తారని చెప్పారు. అందుకోసం కావలసిన పోటీ తత్వంతో కూడిన జ్ఞాన సామర్థ్య పరీక్షలకు తమ విద్యార్థులను సిద్ధం చేస్తున్నామన్నారు. కాట్ నిర్వహించిన పరీక్షల్లో ఆదిత్య టాలెంట్ హైస్కూల్ కి చెందిన విద్యార్థి పి.వికాస్ రెడ్డి 7వ ర్యాంక్ సాధించిన హాంకాగ్



స్పేస్ మూజియం ట్రిప్ కు ఎంపిక కావడం సంతోషంగా ఉదన్నారు. అలాగే విద్యార్థులు ఇ.మనోజ్ కుమార్ , ఎం.పుష్ప, ఎస్.లస్యా జాతీయ స్థాయిలో 98వ స్థానంలో, ప్రవీణ్ కుమార్ బాలరామ్ 130వ ర్యాంక్ సాధించి కాట్ అకాడమీ బెంగుళూరులోని ఇస్రో సెంటర్ సందర్శన ట్రిప్ కు ఎంపికయ్యారన్నారు. వి.ప్రవీణ్ 17వ, కే.శ్రీకాంత్ రెడ్డి 22వ ర్యాంక్ ల తో (కొలకత్తా), కే.ఐశ్వర్య 211వ, ర్యాంక్ రాజీవ్ యాదవ్ 235వ ర్యాంక్ సాధించి హైదరాబాద్ లోని ట్రిప్ కు ఎంపికైనట్లు సంకూరి జయ ప్రకాష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనితా రామక్రిష్ణ, ప్రిన్సిపాల్ క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలోని శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి 25 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య అంగరంగ వైభవంగా జరిగింది.పండితుల ఆశీర్వచనాలు సన్నాయి వాయిద్యాల నడుమ అర్చక బృందం కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణోత్సవానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి శ్రీ మత్స్యగిరిగుట్ట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి కొండల్ రెడ్డి సమర్పించారు, విగ్రహాల దాత సామ బాల్ రెడ్డి, కళ్యాణోత్సవానికి హాజరైన భక్తులు గోవింద నామ స్మరణతో ఆలయం మార్మోగింది అనంతరం కొడితాల అలివేలు అశోక్ గుప్తా దంపతులు కొణితల శ్రీకాంత్ నిమిషా దంపతులు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర పంపిణీ చేయడం జరిగింది.గ్రామ యువకుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ



కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సామ సరస్వతి రాంరెడ్డి విగ్రహ దాత సామ బాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి ఆలయ కమిటీ వైస్ చైర్మన్ సామ నర్సిరెడ్డి ధర్మకర్తలు వాకిటి గంగిరెడ్డి వాకిటి శ్రీనివాస్ రెడ్డి వాకిటి వెంకట్ రెడ్డి గుంటోజు యాదాచారి సామ నవీన్ రెడ్డి పిన్నింటి ధర్మారెడ్డి మాద సోమయ్య గౌడ్ ఆవుల అనిల్ యాదవ్ మీసాల కృష్ణ నాయకులు పులిపల్పుల రాములు గౌడ్ నరసింహా గ్రామ ప్రజలు యువకులు అర్చకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ చొరవ తో హాఫీజ్ పేట సర్వతోముఖాభివృద్ధి..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ అరికపూడి గాంధీ , హాఫీజ్ పేట డివిజన్ పరిధిలోని హాఫీజ్ పేట గ్రామం జామియా



మసీద్ వద్ద నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్, సీసీ రోడ్డు పనులను శరవేగంగా ప్రారంభం అయినాయి.దఈ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ పర్యవేక్షించడం జరిగింది. డ్రైనేజీ సమస్యలను పరిష్కరించే దశగా పనులు సాగడంతో స్థానికులు ఎమ్మెల్యే పనితనం కి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జామియా మసీద్ కమిటీ సభ్యులు మున్నాభాయ్ , ఎండి గౌస్ , నజీర్ , జమీర్ , ఎస్.కె సాధిక్ , యూనిస్ , జమీర్ , స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జనహృదయ నేత ఎమ్మెల్యే కుంభంకు జన్మదిన శుభాకాంక్షలు

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు,వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ మరియు వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ



సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించి ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు.



## మృతురాలి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:** నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని మొలకపట్నం గ్రామానికి చెందిన గంజి పుల్లమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి మృతురాలికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం కింద పదివేల రూపాయలను అందజేశారు. కుటుంబానికి ఎలాంటి సహాయం అవసరమైనా పార్టీ తరఫున ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ పందుల జానకి రాములు గౌడ్, కానుగు రాములు గౌడ్, జి. గిరిబాబు, బారి లింగయ్య, ఎన్. వినోద్ రెడ్డి, రాచూరి అర్జున్, నవీన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నికలలో మిత్రపక్ష అభ్యర్థులను గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**చౌటుప్పల్ ఫిబ్రవరి 7. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ పురపాలక ఎన్నికలలో భారాస, సిపిఐఎం మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో 9వ వార్డు అభ్యర్థి దండ అరుణ్,10వ వార్డు గోశిక సుమతి,16వ వార్డు బత్తుల జయమ్మ,19వ వార్డు బత్తుల శ్రీశైలం గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారంలో మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ లు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పురపాలక ఎన్నికలలో నాయకులు,కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా చివరి నిమిషం వరకు పోరాడాలని పిలుపునిచ్చారు.వార్డు సమస్యలు పరిష్కారం కావాలి అంటే మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.పురపాలక కేంద్రంలో డ్రైనేజీ, రోడ్డు, మంచినీటి సమస్యలతో అనునిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.పట్టణం అభివృద్ధి,వార్డుల అభివృద్ధి మిత్రపక్షాల బలపరిచిన అభ్యర్థులతోనే సాధ్యం అవుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను విస్మరించిందని అన్నారు. అలోచన చేసి అభివృద్ధికి ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో మాజీ జడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు గిర్కటి నిరంజన్,బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి సీపీఎం నాయకులు బూరుగు కృష్ణ రెడ్డి, ఎండి పాషా, గోశిక కరుణకర్, గంగాదేవి సైదులు,జెల్లల పెంటయ్య, వనం ఉపేందర్,గుణమోని ఐలయ్య, బొడ్డు అంజిరెడ్డి, చింతల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



